వరద బాధితులకు నిత్యావసరాల కిట్లు అందాలి

మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

కిట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాల

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 6 : మండలంలోని ప్రతి వరద బాధిత కుటుంబానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు పంపించిన కిట్లను అందజేయాలని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సూచించారు. గురువారం రాత్రి సిద్దిపేట నుంచి వచ్చిన సరుకులను ఆయన మండలంలోని రాజీవ్ గృహకల్ప ఏరియాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పరిశీలించారు. కిట్‌లో మొత్తం ఎన్ని సరుకులు ఉంచాలి.. నాణ్యత, తదితర విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

'కలెక్టర్ సీసీపై చర్యలు శూన్యం'

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 6 : కలెక్టర్ సీసీగా కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారి రఫీపై ఆరోపణలు వస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. రఫీపై గతంలో ఆరోపణలు రావడంతో అప్పటి కలెక్టర్ గౌతమ్ ఆగ్రహం వ్యక్తం చేసి తీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో మిన్నకున్నాడు. మళ్లీ ఇప్పుడు పాత పద్ధతినే కొనసాగిస్తూ అధికారులు, ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఓ ఉద్యోగి ఆత్మహత్యయత్నం చేసుకున్నా ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఉద్యోగులు విస్మయం చెందుతున్నారు. రఫీ తనను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న హరిసింగ్ మూడ్రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. హరిసింగ్ ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వృద్ధురాలిపై దాడి.. బంగారు పుస్తెలతాడు చోరీ

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9: వృద్ధురాలి మెడలోని బంగారపు పుస్తులతాడును ఓ వ్యక్తి లాక్కెళ్లిన ఘటన మండలంలోని వెదుళ్లచెరువులో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కుటుంబ సభ్యులందరూ పొలానికి వెళ్లడంతో అదే గ్రామానికి చెందిన చామకూరి బక్కమ్మ (60) అనే వృద్ధురాలు ఇంటివద్దనే ఉంది. మండలంలోని రమణతండాకు చెందిన నెర్సుల ఉప్పలయ్య శుక్రవారం ఆ వృద్ధురాలికి వద్దకు వచ్చి ఆమెను బెదిరించి, ఆపై దాడి చేసి మెడలోని మూడు తులాల బంగారపు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని వెళ్లాడు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాలకృష్ణారెడ్డి మృతికి సంతాపం

ఖమ్మం/ ఎర్రుపాలెం, సెప్టెంబర్ 6 : తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామా నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. అనేక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. జిట్టా మృతి పట్ల ఎర్రుపాలెం మండల బీఆర్ఎస్ నాయకులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, సూరానేని రామకోటేశ్వరరావు, శీలం కవిత, వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, కామిశెట్టి పవన్ సంతాపం తెలిపారు.

సొసైటీ సీఈవోలకు అవగాహన సదస్సు

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 6 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముఖ్య కార్యనిర్వాహణ అధికారులకు శుక్రవారం ఒక్కరోజు అవగాహన సదస్సు జరిగింది. నగరంలోని డీసీసీబీ సమావేశ మందిరంలో మెస్సర్స్ దివి, చార్టర్ అకౌంటెంట్ కంపెనీ ప్రతినిధులు సీఈవోలకు ఇన్‌కం ట్యాక్స్ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి బీసీసీబీ సీఈవో వీ వసంతరావు, డీజీఎం సర్వేశ్వరరావు, ఏజీఎమ్స్, సీఈవోలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు మృతి

బోనకల్లు, సెప్టెంబర్ 6: మండలంలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ కళాకారుడు కందుకూరి గంగరాజుచారి (90) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతిచెందారు. తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు శుక్రవారం చిన్నబీరవల్లి గ్రామానికి వెళ్లి గంగరాజుచారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాణ్యతయందు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింద షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రేపాకుల రవి,** S/o : (లేట) **సైదులు, వయస్సు :** 32 సం॥లు, **వృత్తి :** ప్రైవేటు ఉద్యోగము, **నివాసం :** ఇ.నెం. 4-5, జలగంనగర్, పెద్దతండ, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపుర రిజిష్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, తిరుమలాయపాలెం రెవిన్యూ మండలము, పిండిప్రోలు గ్రామ పంచాయితీ పరిధిలోని, పాపాయిగూడెం గ్రామము నందు R.C.C. & A.C. Sheet Roof House, తత్సంబంధిత ఖాళీ స్థలము యుక్తముగా గల ఇ.నెం. 11-81నకు చెందిన ఖాళీ స్థలము మొత్తం విస్తీర్ణము. 555-64 చ॥గ॥ = 464-58 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యము. R.C.C. Roof Inc.Toilets : 305-58 Sq.Fts & A.C. Sheet Roof House : 208-44 Sq.Fts., మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా **డాక్యుమెంట్ నెం. 211/2020**గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** G.P. Road, **పడమర :** Open Place of Others, **ఉత్తరం :** House of R.Veera Swamy, **దక్షిణం :** House of J.Kannaiah.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.

NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారులతో మాట్లాడుతున్న డాక్టర్ అమర్‌సింగ్ నాయక్

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 6 : సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అదనపు సంచాలకుడు డాక్టర్ అమర్‌సింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఐడీవోసీలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి చేరుకుని జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రధానంగా ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వరికూటి సుబ్బారావు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు సైదులు, సీతారాం, ప్రోగ్రాం అధికారులు రామారావు, వెంకటరమణ, చందూనాయక్ పాల్గొన్నారు.

రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 : ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తిరుమలరావు, ఆనంద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథులుగా మంత్రులు హాజరవుతారని పేర్కొన్నారు.

వరద బాధితులు అధైర్యపడొద్దు.. అండగా మేమున్నాం

నిత్యం అన్నదానాలు, సరుకులు, దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

మేమున్నామంటూ మున్నేరు వరద బాధితులకు అండగా నిలుస్తున్నారు.. ఎలాంటి సంబంధ, బాంధవ్యాలు లేకున్నా.. మానవతాదృక్పథంతో తోడు నిలుస్తున్నారు. మీకేం కాదంటూ భరోసానిస్తున్నారు. అనుకోని వరదలు మున్నేర ప్రాంత ప్రజలను ముంచెత్తడంతో ఖమ్మం నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలు, జిల్లాల ప్రజలు అండగా నిలుస్తున్నారు. నిత్యం అన్నదానాలు, నిత్యావసర సరుకులు, వంట సామన్లు, బట్టలు పంపిణీ చేస్తున్నారు. – నమస్తే నెట్‌వర్క్

ఖమ్మంలోని తన నివాసంలో జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న ఎంపీ వద్దిరాజు

కొణిజర్ల : నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న గ్రేస్ సర్వీస్ సంస్థ సభ్యులు

ఖమ్మం ఎడ్యుకేషన్ : విన్‌ఫీల్డ్ పాఠశాల ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసరాలు పంపిణీ

చింతకాని : రూ.5 వేల పాకెట్ మనీని తహసీల్దార్‌కు అందిస్తున్న బాలుడు పవన్

ఖమ్మం సిటీ : దుప్పట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ గురునాథం

పెద్దాసుపత్రి సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ

ఖమ్మం సిటీ : నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఖమ్మం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

కూసుమంచిలో యాకూబ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎంపీ వీహెచ్, నాయకులు

వైరాటౌన్ : నిత్యవసర సరుకులు అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంలో భోజన ప్యాకెట్లు అందజేస్తున్న మద్దెల వేణుపాల్

తిరుమలాయపాలెం మండలంలోని రాకాసితండాలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్

రఘునాథపాలెం : మున్నేరు బాధిత మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఖమ్మం వ్యవసాయం : అన్నదానం చేస్తున్న వర్తక సంఘం వ్యాపారులు

ఖమ్మం టీజీఏఐడీసీ ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళం నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం : అన్నదానం చేస్తున్న ఆటో కార్మికులు

మధిర : వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మల్లాది సేవా ట్రస్టు బాధ్యులు

మధిరలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న అధికారులు

ఎర్రుపాలెంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న అధికారులు

వైరాటౌన్ : నిత్యావసర వస్తువులు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

'రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి'

బోనకల్లు, సెప్టెంబర్ 6: రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బోనకల్లులో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మార్చి నెలలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు ఇప్పటి వరకూ బెనిఫిట్స్‌ను అందించకపోవడం శోచనీయమని అన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

రఘునాథపాలెం, సెప్టెంబర్ 6 : ఖమ్మం జిల్లావ్యాప్తంగా వర్షాలకు నష్టపోయిన ప్రజలను వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి పాముల మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మురళి, సంగక్క, పటేల్, పీడీఎస్, పీవోడబ్ల్యూ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై బురద తొలగింపు

రఘునాథపాలెం, సెప్టెంబర్ 6 : ఖమ్మం నగర శివారు దంసలాపురం వద్ద ప్రధాన రోడ్డులో పేరుకపోయిన బురదను శుక్రవారం పోలీసులు తొలిగించారు. వరదల కారణంగా ఖమ్మం అర్బన్ శివారు దంసలాపురం వద్ద బోనకల్లు రోడ్డులో బురద తీవ్రంగా పేరుకపోయింది. అనేకమంది వాహనదారులు బురదలో జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. చింతకాని మండలం రామకృష్ణాపురానికి చెందిన భార్యాభర్తలు గుర్రం నాగేశ్వరరావు–వసంత సైతం అదే రోడ్డులో పడిపోయారు. చికిత్స పొందుతూ వసంత బుధవారం చనిపోయింది. నాగేశ్వరరావు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ఓ ప్రాణంపోతే కానీ పోలీసుల్లో చలనం రాలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు'

బోనకల్లు, సెప్టెంబర్ 6: పారిశుధ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించొద్దని వైద్యాధికారి స్రవంతి సూచించారు. మండలంలోని గార్లపాడు గ్రామంలో శుక్రవారం పర్యటించిన ఆమె.. అక్కడి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో డెంగీతో బాధపడుతున్న వ్యక్తికి పలు జాగ్రత్తలు సూచించారు.

బాధితులకు చిన్నారి సాయం

చింతకాని, సెప్టెంబర్ 6: ఓ చిన్నారి తాను దాచుకున్న పాకెట్ మనీ రూ.5 వేలను వరద బాధితులకు సహాయంగా అందించాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా.. తన తండ్రి సహాయంతో ఆ మొత్తాన్ని ఏకంగా చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజుకు శుక్రవారం అందజేశారు. చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన చెవుల పవన్‌ను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ : ఏడీఈ

మధిర, సెప్టెంబర్ 6: మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని గణేశ్ మండపాలకు విద్యుత్ దీప అలంకరణ కోసం ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ మధిర ఏడీఈ ఎం.అనురాధ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్‌ను పొందాలనుకునే మండపాల నిర్వాహకులు స్థానిక ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచిత వైద్యశిబిరం

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 6: మండలంలోని జమలాపురంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరం, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న 66 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వార్షకాలం సీజన్‌లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. జమలాపురం పల్లెదవాఖానా వైద్యురాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలకు అంతరాయం

పెనుబల్లి, సెప్టెంబర్ 6: వారంరోజులుగా కురుస్తున్న వర్షాలకు బ్యాంకు సేవలకు పూర్తి స్థాయిలో ఇబ్బందులు కలిగాయి. వీఎం బంజర పరిసర ప్రాంతం, మండలంలోని సెల్ వినియోగదారులకు నెట్‌వర్క్ అంతరాయం కలగడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శనివారం నుంచి ఏపీజీవీబీ ఆన్‌లైన్ నెట్‌వర్క్ అంతరాయం ఉంది. డీసీసీబీకి శుక్రవారం పూర్తిస్థాయిలో అంతరాయం ఏర్పడింది. దీంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

పిల్లలకు పోషకాహారమివ్వాలి

పెనుబల్లి/ సత్తుపల్లి, సెప్టెంబర్ 6: పిల్లలకు పోషకాహారం అందించడం ద్వారానే వారిలో వచ్చే శ్యామ్, మామ్ సమస్యను నివారించవచ్చని ఐసీడీఎస్ ఏసీడీపీవో ఎస్‌కే మెహరున్నిస్సాబేగం పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఏరుగుట్ట 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

సత్తుపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గుర్తించిన శ్యామ్‌మామ్ (అతి తీవ్ర పోషణ లోపం) ఉన్న పిల్లలకు ఐసీడీఎస్ కల్లూరు ప్రాజెక్టు సీడీపీవో నిర్మలాజ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం కల్లూరు పీహెచ్‌సీ వైద్యులు నవ్యకాంత్, మౌనిక, అఖిల వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు సంధ్యారాణి, సుజాత, భవానీ, వెంకటమ్మ, హెచ్ఎం స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

విశ్వశాంతిలో గణేశ్ పూజలు

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 6: స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు మట్టితో వివిధ రకాల ఆకృతులతో పర్యావరణహిత గణనాథులను తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందన్నారు. సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

వేంసూరు, సెప్టెంబర్ 6: వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కందుకూరు, జయలక్ష్మీపురం, గూడూరు, బీరాపల్లి, భీమవరం గ్రామాల్లో శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. 154 మందికి వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఇందుప్రియాంక, పల్లవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 6: జేవీఆర్ ఓసీ సత్తుపల్లి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజు ఆదేశాల మేరకు స్థానిక ఆర్ అండ్‌ఆర్ సెంటర్‌లో డాక్టర్ బీ నర్సింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 47 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ డీ శ్రీషా, కే దేవదాస్, జేవీఆర్‌వోసీ వైద్యసిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

వేంసూరు, సెప్టెంబర్ 6: వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మండలంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, స్థలం కోసం తహసీల్దార్ అనుమతులు ఉండాలన్నారు. మైక్ అనుమతి కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, కరెంట్‌కు ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలని తెలిపారు. విగ్రహం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇద్దరు సభ్యులు ప్రతిరోజూ మండపాలను పరిశీలన చేయాలని, డీజేకు ఎటువంటి అనుమతి లేదన్నారు. ఎవరైనా ఉపయోగిస్తే కమిటీ సభ్యులపై, డీజే ఓనర్స్‌పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

రెబ్బవరంలో పోషణ మాసోత్సవాలు

వైరా రూరల్, సెప్టెంబర్ 6: మండలంలోని రెబ్బవరం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బీ తల్లి, పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఎనిమియా, కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కంచర్ల భాగ్యలక్ష్మి, కే రోహిణి, కే అన్నపూర్ణ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పశువుల సంతకు వేలం

కారేపల్లి, సెప్టెంబర్ 6: స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే పశువుల సంత వేలంను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కారేపల్లికి చెందిన ఆదెర్ల స్రవంతి–ఉపేందర్ రూ.1,30లక్షలకు వేలంపాటలో పశువుల సంత నిర్వహణను దక్కించుకున్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి, సిబ్బంది మూడు మోహన్, నర్సింహరావు, శేషయ్య, రాందాస్, నర్సింహరావు, గోపాలరావు, సత్యం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కారేపల్లి,సెప్టెంబర్ 6: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాష్, పగడాల మంజుల, బానోత్ దేవ్లా, ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

మట్టి వినాయకుడినే పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని శుక్రవారం జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కాగా నేడు వినాయక చవితి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నిర్వాహకులు మండపాలను సిద్ధం చేశారు. – నమస్తే నెట్‌వర్క్

సత్తుపల్లి: మట్టి విగ్రహాలతో విద్యార్థులు

సత్తుపల్లి టౌన్: మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తున్న విద్యార్థులు

సత్తుపల్లి టౌన్: మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేత మాధురి మధు

సత్తుపల్లి టౌన్: వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీని ప్రారంభిస్తున్న ఏసీపీ

సిద్ధంగా ఉన్న గణేశ్ మండపం

అమ్మకాన